AUM SRI SAI RAM

# SRI SATHYA SAI SEVA ORGANISATIONS
## TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.05/2021/SP/TS** **Date: 29-01-2021**

### పరిపూర్ణ మహావతార్ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకల సందర్భంగా దేశవ్యాప్తంగా 6000 గ్రామాలలో సమగ్ర గ్రామ సేవ నిర్వహణ

**(2021 గురుపూర్ణిమ నుండి 2025 అవతార ప్రకటన వరకు)**

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

సాయిరాం!

"గ్రామ సేవయే రామసేవ, జనుల సేవయే జనార్ధనుని సేవ" అన్న స్వామివారి దివ్య వాక్కుల స్ఫూర్తితో 2021 గురుపూర్ణిమ పర్వదినము నుండి 2025 అవతార ప్రకటన వరకు దేశ వ్యాప్తంగా 6000 గ్రామాలలో సమగ్రమైన పద్ధతిలో గ్రామసేవా కార్యక్రమం నిర్వహించుటకు అఖిల భారత శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిర్ణయించినవి.

అఖిల భారత అధ్యక్షుల వారి ఆదేశాలను అనుసరిస్తూ, రాష్ట్రములో ప్రతీ సమితి పరిధిలో రెండు గ్రామాలను క్రింద ఇవ్వబడిన అర్హతలకు అనుగుణంగా ఎంపిక చేసుకొని, సమగ్రమైన పద్ధతిలో సేవలను నిర్వహించేలా సమితి బాధ్యులను సమాయత్తం చేయవలసినదిగా జిల్లా/కార్యనిర్వాహక అధ్యక్షులకు మనవి.

*గ్రామ ఎంపిక :*

1) సమితి సేవాదళ్ సభ్యులు సులభంగా వెళ్లగలిగే గ్రామమై ఉండవలెను.
2) ప్రయాణ సమయం మరీ ఎక్కువగా ఉండకుండా చూసుకోవలెను.
3) 100 నుండి 200 ఇళ్ళు, 500 నుండి 1000 జనాభా గల గ్రామమై ఉండవలెను.
4) గ్రామంలో అధికులు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారై ఉండవలెను.
5) పారిశుద్ధ్య లోపం, నిరక్షరాస్యత అధికంగా ఉండి, చెడు వ్యసనాలకు బానిసలై, కష్టనష్టాలకు గురియగుచున్నవారు ఉన్న గ్రామానికి ప్రాధాన్యత.

6) త్రాగునీటి సమస్య ఉండి, వైద్య సదుపాయం సరిగా అందని, నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్న గ్రామానికి/తండాకి ప్రాధాన్యత.
7) ఎంపిక చేసిన నాటికి ఆ గ్రామములో శ్రీ సత్యసాయి భజన మండలి ఉండి ఉండకూడదు.
8) ఇతర స్వచ్ఛంద సంస్థలు దత్తత తీసుకొనని గ్రామమై ఉండవలెను.
9) SSSVIP, శ్రీ సత్యసాయి విద్యాజ్యోతి, శ్రీ సత్యసాయి ట్రైబల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం, శ్రీ సత్యసాయి గ్రామసేవా మహాయజ్ఞం లాంటి కార్యక్రమాలు నిర్వహించిన / నిర్వహిస్తున్న గ్రామములు/తండాలతో అనగా సంస్థతో ఇంతకు పూర్వం అనుబంధం ఉన్న వాటితో బాటు కొన్ని క్రొత్త గ్రామాలను/తండాలను ఎంచుకోవచ్చు.

*కార్యాచరణ ప్రణాళిక :*

1) *మహా శివరాత్రి 2021 లోపు గ్రామ సర్వే, ఎంపిక పూర్తి చేయవలెను.*
2) *ఆరాధన మహోత్సవం 2021 లోపు పూర్తి స్థాయిలో గ్రామముల ఎంపిక (ప్రతి సమితికి కనీసం రెండు, ఆక్టివ్ సమితులైతే రెండు కంటే ఎక్కువ. ఉదా: జిల్లాలో 5 సమితులుంటే ఆ జిల్లాలో 10 కి తగ్గకుండా గ్రామములను ఎంపికచేసి, సేవా కార్యక్రమముల నిర్వహణ జరిగేలా జిల్లా అధ్యక్షులు పూర్తి బాధ్యత వహించవలెను.)*
3) *ఆరాధన మహోత్సవం నుండి 2021 గురుపూర్ణిమ లోపు గ్రామములో నిర్వహించదలచిన సేవా కార్యక్రమముల ప్రణాళిక సిద్ధము చేయుట.*
4) *అదే సమయంలో అనగా ఆరాధన మహోత్సవం నుండి 2021 గురుపూర్ణిమ లోపు సంస్థ మూడు విభాగముల ద్వారా నిర్వహించు సేవలకు సేవాదళ్ సభ్యుల సన్నద్ధత, వారికి శిక్షణ, సేవలు చేయు విధానం, వనరులు సమకూర్చుకొనుట మొదలగు అంశములపై సమగ్ర విధానము ఏర్పరచుకొనుట.*
5) *గురుపూర్ణిమ 2021 నుండి సేవా కార్యక్రమముల ప్రారంభం.*
6) *అవతార ప్రకటన 2025 వరకు సేవలను నిరంతరంగా, ప్రణాళికా బద్ధంగా నిర్వహించుట.*
7) *మనం చేయు సేవా కార్యక్రమములు సమగ్రంగా, ఆధ్యాత్మిక ప్రాతిపదికన గ్రామములోని అన్ని అవసరములకు మనకున్న పరిధిలో గ్రామస్థులకు తగు సేవలను* అందిస్తూ, గ్రామస్థులు అధ్యాత్మిక మార్గంలో, ప్రశాంత జీవనం కొనసాగించే దిశగా ప్రయత్నించుట.

ఈ నాలుగు/ఐదు సంవత్సరాల నిరంతర సేవల ద్వారా ఎంచుకున్న గ్రామములో శ్రీ సత్యసాయి సేవా సమితి ఏర్పాటుకు తగు ఉత్సాహ ప్రోత్సాహములను అందచేయవలెను.

ప్రేమ స్వరూపులైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు ప్రసాదించిన ఈ సేవా భాగ్యాన్ని మనము అందరము అందుకొని, సేవలలో ఉత్సాహంగా పాల్గొని ఈ సేవా పుష్పాన్ని భగవానుని 100 వ జన్మదినోత్సవ సంబరాలలో అందరం ఐక్యతతో, భక్తితో స్వామివారి దివ్య శ్రీ చరణముల చెంత సమర్పించుదాం.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్